ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 19-06-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ధరణి పోర్టల్ వల్ల ఎదురైన సమస్యలను భూభారతి చట్టం ద్వారా ఆగస్టు 15 నాటికి పరిష్కరిస్తామని రెవెన్యు శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు.

2. రాష్ట్రంలోని ఐటిఐల్లో సుమారు 2 వేల 76 కోట్ల రూపాయల వ్యయంతో 47 అడ్వాన్స్ డ్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు కార్మికశాఖ మంత్రి జి.వివేక్ చెప్పారు.

3. పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యనందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సిషియల్ స్కూళ్లు నిర్మిస్తోందని మంత్రి వాకాటి శ్రీహరి చెప్పారు.

4. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం నేపధ్యంలో నెలకొన్న పరిస్థితుల కారణంగా 110 మంది భారతీయ విద్యార్థులతో ఉత్తర ఇరాన్ నుండి బయలుదేరిన విమానం ఈ తెల్లవారుజామున న్యూఢిల్లీకి చేరుకుంది.

**ఇందిరమ్మ ఇళ్లు**

గత ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని భూభారతి చట్టం ద్వారా వచ్చే ఆగస్టు 15నాటికి పరిష్కరిస్తామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆయన ఈ రోజు మంజూరు పత్రాలు

అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ... గత ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు దత్తత తీసుకొన్న ఈ గ్రామంలో అభివృద్ధి ఆనవాళ్లు లేవని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి గృహ హక్కు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఆకుల అగవ్వకు తొలుత మంజూరు పత్రాన్ని మంత్రి అందించగా , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆమెకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు.

పీటీసీ, యాదాద్రి భువనగిరి

**ఐటీఐ-వివేక్**

రాష్ట్రంలోని ఐటిఐల్లో సుమారు 2 వేల 76 కోట్ల రూపాయల వ్యయంతో 47 అడ్వాన్స్ డ్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు కార్మిక, గనులు శాఖ మంత్రి జి.వివేక్ చెప్పారు. ఇందుకు టాటా టెక్నాలజీస్ సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. నిన్న మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత సంబంధిత ఫైలుపై తొలి సంతకం చేశారు. ఇసుక సామాన్యులకు అందుబాటులో ఉండేలా పటిష్ట విధానాన్ని రూపొందిస్తామని చెప్పారు. గతంలో తన తండ్రి వెంకటస్వామి , సోదరుడు వినోద్ నిర్వహించిన కార్మిక శాఖనే తనకు దక్కడం సంతోషకరమని వివేక్ అన్నారు.

డెస్క్

**మంత్రి వాకిట**

పేద విద్యార్థులకు నాణ్యతతో కూడిన అంతర్జాతీయ స్థాయి విద్యను అందించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని పశుసంవర్ధక, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. నారాయణపేట జిల్లా మండల కేంద్రం మక్తల్ లో 244 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న నిర్మిస్తున్న 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాల పనులను ఆయన ఈ ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్ ... వాకిటి శ్రీహరి

పీటీసీ, మహబూబ్ నగర్

ఓటర్ల జాబితా

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ల జాబితాలను శాసనసభ ఎన్నికల ఓటర్ల జాబితాలతో సరి పోల్చాలని రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. పంచాయతీరాజ్ ఎన్నికల కోసం జిల్లా, మండల పరిషత్ ల ప్రాయోజిత నియోజకర్గాల వారీగా ఓటర్ల జాబితాలు తయారయ్యాయి. వాటిని శాసనసభ ఎన్నికల ఓటర్ల జాబితాలతో పోల్చి నివేదిక పంపిన వెంటనే ఓటర్ల తుది జాబితా విడుదల చేయవలసి ఉంటుందని ఎన్నికల కమిషన్ తెలిపింది.

డెస్క్

**విద్యుత్-జూపల్లి**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోఅర్హులైన రైతులుకు వెంటనే వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలపి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో రైతుల సమస్యలపై ఆయన నిన్న హైదరాబాద్ లో సమీక్షించారు. అవసరమైన చోట కొత్త గా సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. కొల్లాపూర్ లోని వంద పడకల ఆసుపత్రికి నిరంతరం విద్యుత్ సరఫరా జరిగేలా కొత్త విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**మావోయిస్టులు**

భద్రాద్రీ కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఎదుట 12 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై ముగ్గురు

మహిళలు, ముగ్గురు పురుషులు లొంగిపోయినట్లు ఎస్పీ రోహిత్ రాజ్ చెప్పారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని చెప్పారు.

బైట్ ... రోహిత్ రాజ్

పిటిసి, భద్రాద్రీ కొత్తగూడెం

**రేవంత్ రెడ్డి –ఢిల్లీ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , శ్రీధర్ బాబు ఆయన వెంట ఉన్నారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ లతో రాష్ట్రానికి సంబంధించిన గోదావరి-బనకచర్ల, హైదరాబాద్ మెట్రో విస్తరణ గురించి చర్చిస్తారు. ఇంగ్లండ్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ ను ముఖ్యమంత్రి మర్యాద పూర్వకంగా కలుస్తారు.

డెస్క్

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**<u>జంపన్న - నిధులు</u>**

ములుగు జిల్లా మేడారం వద్ద జంపన్న వాగు రివర్ ఫ్రంట్ అభివృద్ధికి ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. అందుకు మంత్రి సీతక్క ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా పెద్ద సంఖ్యలో ఈ వాగులో పుణ్యస్నానాలు ఆచరిస్తారు.

డెస్క్

**<u>శిల్పా లే అవుట్</u>**

హైదరాబాద్ లోని గచ్చిబౌలి-కొండాపూర్ మార్గంలో నిర్మించిన శిల్ప లేఅవుట్ రెండవ లెవల్ వంతెనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 28న ప్రారంభిస్తారని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు. ఆరు వరుసల ఈ వంతెనకు దివంగత నేత పి.జనార్దన్ రెడ్డి పేరు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని కూడా ఆమె ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.
డెస్క్

## MEA - OPERATION SINDHU

ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం నేపధ్యంలో నెలకొన్న పరిస్థితుల కారణంగా 110 మంది భారతీయ విద్యార్థులతో ఉత్తర ఇరాన్ నుండి బయలుదేరిన విమానం ఈ తెల్లవారుజామున న్యూఢిల్లీకి చేరుకుంది. ఇరాన్ ,ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న వివాదం కారణంగా పరిస్థితి దిగజారుతున్న దృష్ట్యా , భారత్ తన పౌరులను ఇరాన్ నుండి తరలించడానికి ఆపరేషన్ సింధును ప్రారంభించింది. మొదట టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం ఉత్తర ఇరాన్ నుండి 110 మంది భారతీయ విద్యార్థులను తరలించింది . ఈ నెల 17న వారు అర్మేనియాలోకి సురక్షితంగా ప్రవేశించేం దుకు సహాయపడింది. ఈ విద్యార్థులు నిన్న మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో యెరెవాన్ నుండి బయలుదేరి ఈ ఉదయం న్యూఢిల్లీ చేరుకున్నారు.

**NSD**

**ప్రధానమంత్రి - 11 ఏళ్ల పాలన బైట్**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలనలో ఎన్నో అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని, దేశానికి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకున్నారని వరంగల్ జిల్లా వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానమంత్రి తీసుకున్న సాహసోపేత నిర్ణయాల్లో ఆపరేషన్ సిందూర్ ఒకటని వరంగల్ కు చెందిన మాజీ సైనిక ఉద్యోగి భిక్షపతి తన అభిప్రాయాన్ని ఆకాశవాణితో వ్యక్తం చేశారు.

బైట్ ... మాజీ సైనిక ఉద్యోగి భిక్షపతి

పిటిసి, వరంగల్

**క్యాజవల్స్ నియామక ప్రకటన.**

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ప్రాంతీయ వార్తా విభాగంలో తెలుగు ,ఇంగ్లీష్,ఉర్దూ న్యూస్ ఎడిటర్లు, తెలుగు, ఉర్దూ న్యూస్ రీడర్లు , బ్రాడ్ కాస్ట్ అసిస్టెంట్ల తాత్కాలిక ప్రాతిపదికపై భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వాని స్తోంది. అభ్యర్థులు 21–50 సంవత్సరాల మధ్య వయస్కులై ఉండాలి. ఆసక్తి కల వారు స్వయం ధ్రువీకరణ సర్టిఫికేట్ కాపీలు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో దరఖాస్తును ఆకాశవాణి , సైఫాబాద్, హైదరాబాద్ 500004 చిరునామాకు పంపాలి. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలు చేరేందుకు తుది గడువు వచ్చే నెల 4వ తేది. ఎంపికైన అభ్యర్థులు నెలకు గరిష్ఠంగా ఆరు రోజులు పనిచేయవలసి ఉంటుంది. www.newsonair. gov.in/vacancies వెబ్‌సైట్ లో మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు.

డెస్క్

**కామన్ బోర్డు**

రెండు తెలుగు రాష్ట్రాలు సహా ఏడు రాష్ట్రాల్లో 10 , 12 తరగతుల్లో ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉన్నందున కామన్ బోర్డు ఏర్పాటు చేసుకోవాలని కేంద్ర విద్యాశాఖ సూచించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ , కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్ ,అస్సాం, మణిపూర్ రాష్ట్రాల్లో గత ఏడాది ఉత్తీర్ణత శాతం 44 శాతం మాత్రమే నమోదైందని తెలిపింది. ఆయా రాష్ట్రాలు కామన్ బోర్డు ఏర్పాటు చేసుకోవడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు.

డెస్క్

**నల్గొండ - క్రీడా పాఠశాల**

రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో ప్రస్తుత విద్య సంవత్సరానికి 4వ తరగతిలో ప్రవేశానికి ఈనెల 23న జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. కరీంనగర్, ఆదిలాబాద్, హకీంపేట్ పాఠశాలల్లో ప్రవేశాల కోసం ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు

ఆయన చెప్పారు. ఎంపికైన విద్యార్థులకు వచ్చే నెల 1వ తేది తర్వాత ప్రవేశాలు కల్పిస్తామని తెలియజేశారు.

**పిటిసి, నల్గొండ**

**ముఖ గుర్తింపు**

అంగన్ వాడీ కేంద్రాల్లో ఆహార పంపిణీ ,ఇళ్ల వద్ద రేషన్ తీసుకునే వారి ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నిషన్) విధానం వచ్చే నెల 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుంది. ఈ పద్ధతిని తప్పని సరిగా అమలు చేయాలంటూ కేంద్ర మహిళా ,శిశు సంక్షేమ శాఖరాష్ట్ర ప్రభుత్వాలు , కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. కొత్త లబ్ధిదారులకు వచ్చే ఆగస్టు 1 నుంచి ముఖగుర్తింపు తప్పనిసరని ఆ శాఖ పేర్కొంది. లబ్ధిదారులు ఈ-కేవైసీ , తమ ఫొటో ద్వారా స్వయంగా నమోదు చేసుకోవచ్చని తెలిపింది.
డెస్క్

**యోగ – సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో , అంతర్జాతీయ యోగ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా యోగా ఆసనాలపై ఈరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయూష్ , యూనాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బి. శ్రీనివాస్ ఆకాశవాణితో మాట్లాడుతూ...

సౌండ్ బైట్ ... బి. శ్రీనివాస్

పిటిసి, సిరిసిల్ల

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వినవచ్చు.